# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఎల్బీనగర్ నియోజకవర్గం అధిక నిధులు మంజూరు



**మధుయాష్కి గౌడ్**

**చంపాపేట డివిజన్ మారుతి నగర్‌లో రూ. 1.44 కోట్లతో చేపటనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మల్ రెడ్డి రాంరెడ్డి, మిద్దెల జితేందర్‌లతో కలిసి శంకుస్థాపన**

ఎల్ బి నగర్ ఆగష్టు 29(వాయిస్ టుడే ): సీఎం రేవంత్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి పనులకు ప్రత్యేక సహకారం అందిస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. చంపాపేట డివిజన్లోని మారుతీ నగర్ కాలనీలో లో రూ. 1.44 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ లతో తో కలిసి మధుయాష్కి గౌడ్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. అభివృద్ధి కోసమని పార్టీ మారిన ఇక్కడి ఎమ్మెల్యే, ఏ అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశాడని, సూర్యుడి కంటే ముందే లేస్తా అని డైలాగులు మాత్రమే చెప్పుకుంటున్నాడని విమర్శించారు. మూసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి పొందాడే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు.

రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే నియోజకవర్గానికి నిధులు మంజూరయ్యాయని బిజెపి మాజీ కార్పొరేటర్లు సైతం పలు వేదికలపై మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు స్పందించి పనిచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రజలు కట్టిన పన్నులను కాళేశ్వరానికి తరలించి కమీషన్లు దండుకొని తిన్నారని, సీఎం రేవంత్ రెడ్డి మాత్రం నగరంలో వసూలు చేసే పన్నులను ఇక్కడి అభివృద్ధి కే ఖర్చు చేస్తున్నారన్నారు. నగరంలో మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు కల్పించేలా కృషి చేస్తున్నామన్నారు. చంపాపేట డివిజన్లో గతంలో వరద ముంపు సమస్యలు ఉంటే, తాము రూ. 5కోట్ల నిధులతో పనులు చేయించి సమస్య తీర్చామన్నారు. డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎంపీగా ఈటల రాజేందర్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకొచ్చారు..? అని ప్రశ్నించారు. ఇక్కడి ఎమ్మెల్యే 118 జీవో ద్వారా కన్వీనెంట్ డేట్ తీసుకొచ్చి ప్రజలకు బురిడీ కొట్టించాడన్నారు . మునుగోడు ఉప ఎన్నికను పురస్కరించుకొని హడావుడిగా 118 జీఓ తీసుకొచ్చి.. ప్రజలు కష్టపడి కొనుక్కున్న ఇళ్లలో ప్రజలే కబ్జాదారులని కన్వీనియన్స్ డీడ్ లలో చూపించారని, ప్రజలతో పైసలు కట్టించి కన్వీనియన్స్ డీడ్ పేరిట చిత్తుకాగితాన్ని అందజేశారని విమర్శించారు.

SIR ఫేజ్ -2లో ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని.. 1,87,000 ఓట్లు నో మ్యాపింగ్ లో ఉన్నాయని, నోటీసులు అందుకునే అందరూ సరైన వివరాలు అందించి ఓట్లు నమోదు చేసుకోగలరని సూచించారు. మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఏర్పడిన తర్వాత మధుయాష్కి గౌడ్ సహకారంతో వివిధ నియోజకవర్గంలో రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎల్బీనగర్ అంటే సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక అభిమానమన్నారు. గత ప్రభుత్వంలో 100 కోట్ల నిధులు కూడా నియోజకవర్గానికి రాలేదని.. అభివృద్ధి పేరిట ఇక్కడి ఎమ్మెల్యే డ్రామాలు ఆడుతుంటాడని విమర్శించారు. మేము మంత్రి కి రోడ్లు, అభివృద్ధి విషయాలు చెప్పగానే.. ఎమ్మెల్యే వాటిపై మాట్లాడుతూ. తానే చేస్తున్నట్లు డ్రామాలు చేస్తుంటారని విమర్శించారు. ఈ సందర్భంగా మధుయాష్కి దుర్గాభవాని నగర్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అధ్వానంగా మారిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. కబ్జాదారుల నుంచి ఇటీవల హైడ్రా కాపాడిన పార్కు స్థలాన్ని పరిశీలించారు. కాలనీవాసుల విన్నపం మేరకు పార్కుగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పార్క్ స్థలాన్ని కాపాడిన హైడ్రాను అభినందించారు. ఎస్సీ బస్తీ లోని నవజీవన్ జ్యోతి సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి సామ రమణారెడ్డి , డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్ , మాజీ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్ , నాయకులు కారుకొండ శివ , తోకటి కిరణ్ , దుర్గా రెడ్డి , బండ సురేందర్ , జిల్లా స్పోక్స్ పర్సన్ దాము మహేందర్ యాదవ్ , జిల్లా కార్యదర్శి జక్కా సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఎస్సై సురేష్ యాదవ్ ఘన విజయం

మాడుగులపల్లి, ఆగస్టు 29 (వాయిస్ టుడే): తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TGPOA) ఎన్నికలు--2026లో మాడుగులపల్లి మండల ఎస్సై పి. సురేష్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఎస్సై/ఏఎస్సై మిర్యాలగూడ డివిజన్ విభాగంలో అత్యధిక మద్దతుతో గెలుపొందిన ఆయనకు నల్గొండలో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ఉత్తమ అభ్యర్థి ధృవీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారి సురేష్ యాదవ్‌ను అభినందిస్తూ ధృవీకరణ పత్రాన్ని ప్రదానం చేశారు. ప్రజలకు నిబద్ధతతో సేవలందించే పోలీసు అధికారులకు ఈ విజయం ప్రోత్సాహకంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. సహచర పోలీసు అధికారులు, సిబ్బంది సురేష్ యాదవ్‌కు సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు సైదిరెడ్డి స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ తో పాటు మాజీ జెడ్పిటిసి పుల్లెంల సైదులు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నరసింహ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు శ్రవణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## మహారాష్ట్ర శంభాజీ నగర్ భద్ర హనుమాన్, బుల్టాన చక్రధర్ స్వామి ఆలయాల్లో

**ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 29: ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ ఈ రోజు భద్ర హనుమాన్ స్వామి మరియు బుల్టాన చక్రధర్ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అక్కడి ఆశ్రమాన్ని సందర్శించి భోజనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

## మనియార్‌పల్లిలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడా కిట్ల పంపిణీ



జహీరాబాద్ ఆగస్టు 29 (వాయిస్ టుడే) : ప్రముఖ హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని కోహిర్ మండలం మనియార్‌పల్లి గ్రామంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో యువజన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. అస్మా.హాజరై, ఎం.ఎస్. ఫౌండేషన్ సహకారంతో గ్రామ యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అస్మా మాట్లాడుతూ.. ఖేలేగా భారత్.జీతేగా భారత్ నినాదంతో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంతో పాటు.క్రీడా విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆటలు శరీరానికి శక్తినీ, దృఢత్వాన్నీ అందించడంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని ఆమె పేర్కొన్నారు. నేటి డిజిటల్ యుగంలో యువత మొబైల్ ఫోన్లకే పరిమితం కాకుండా మైదానాల్లో ఆడితేనే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటారని సూచించారు. క్రీడల ద్వారా ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి తగ్గుతుందని.. టీమ్‌వర్క్, బాధ్యతాయుత ప్రవర్తన, పట్టుదల వంటి సద్గుణాలు అలవడతాయని తెలిపారు. యువత క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలనిఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సొసైటీ డైరెక్టర్ భాగయ్య, మాజీ స్కూల్ చైర్మన్ సయ్యద్ గఫార్, దర్గా సదర్ షాబుద్దీన్, వార్డు సభ్యులు విట్టల్, స్వప్న, సాయికుమార్, సద్దాం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షఫీయుద్దీన్, గ్రామ యువత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

**డీఎస్పీ అరుణ్ కుమార్**

భద్రాచలం, ఆగస్టు 29 : డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించాలనీ భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ అరుణ్ కుమార్ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించి సిబ్బంది విధుల నిర్వహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. భద్రాచలం పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు నిరంతరం చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, బస్టాండ్, దేవాలయాల పరిసరాలు తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిరంతరం నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల వివరాలను సీసీటీఎన్ఎస్ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని సూచించారు. బ్లూకోల్ట్స్ వాహనాలతో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయాలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే నియంత్రించాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తిరుపతి పాల్గొన్నారు.




## రెడ్ల ఆధిపత్యంపై విరుచుకుపడ్డ విశారదన్

**బానిసలకు నమస్తే... అని ప్రసంగం ప్రారంభించిన విశారదన్**

మిర్యాలగూడ ఆగస్టు 29 (వాయిస్ టుడే ప్రతినిధి): నల్గొండ జిల్లాలో గత దశాబ్ద కాలంగా రెడ్ల ఆధిపత్యం నడుస్తుందని వారి ఆధిపత్యాన్ని అణచివేయడమే లక్ష్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఏర్పడిందని జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ లోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావ దినోత్సవ అతను ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిర్యాలగూడలో గత కొంతకాలంగా అగ్రవర్ణాల అయినటువంటి వాస్తు శిల్పి బి.ఎన్.రెడ్డి భీమిరెడ్డి నరసింహారెడ్డి జైపాల్ రెడ్డి లు మిర్యాలగూడ నుండి పార్లమెంట్ సభ్యుల గా ఎన్నికై దేశవ్యాప్తంగా పార్లమెంట్ ప్రాంగణంలో తమ రెడ్ల ప్రాతినిధ్యానికి పెద్దదిక్కుగా వ్యవహరించే వారు అని దుయ్య బట్టారు . స్థానిక ఎంపీ ఎమ్మెల్యే లు రైస్ మిల్లర్ ల తో ఏకమై రైతులను గిట్టుబాటు ధర కల్పించకుండా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి కులం ఎంతో వారికి అంత వాటా దక్కాలని అనే నినాదంతో జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఆంధ్ర రెడ్లు తెలంగాణ రెడ్లు ఏకమై దళిత బహుజనులను వెనక్కి నెట్టివేశారని తెలిపారు. భవిష్యత్తులో మిర్యాలగూడ నియోజకవర్గంలో బహుజన భోజనం అనే కార్యక్రమం ఏర్పాటు చేసి బీసీ ఎస్సీ ఎస్టీలు ఏకమవడానికి బృహత్తర మైన కార్యక్రమం చేపట్టనున్న ట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి కృష్ణయ్య డాక్టర్ జాడి రాజు తమ్మడ బోయిన అర్జున్. జ్వాలా వెంకటేశ్వర్లు అంజయ్య ఎరుకుల మొండి కత్తి లింగయ్య ఎల్లయ్య మహారాజ్ రెమడాల వెంకటేష్ బంటు కవిత చెలిమెల పద్మయ్య బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందాలి**

**- నందికొండ మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ**

నాగార్జునసాగర్,ఆగస్టు 29 (వాయిస్ టుడే): పైలాన్ కాలనీ గురవయ్య రేషన్ దుకాణం వద్ద శనివారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి మున్సిపల్ చైర్మన్ మానస స్వర్ణ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల కు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మానస స్వర్ణ మాట్లాడుతూ,ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా పారదర్శకంగా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు,నూతన స్మార్ట్ రేషన్ కార్డుల రాకతో ప్రజలకు మరింత సులువుగా ప్రభుత్వ రేషన్ సరుకులు ఇతర సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఓబీసీ అధ్యక్షులు జంగన్న,నందికొండ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజీబ్,వ్యాపారవేత చిరంజీవి రెడ్డి, ఏడవ వార్డు ముఖ్య నాయకులు వెంకటేష్ పార్టీ నాయకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.